# పిలవని పేరంటం

మండువాలో అడుగుల అలికిడీ, కొత్త గొంతుకా విని, కాంతారాణి పక్కమీంచి లేచి బయటికొచ్చింది. గోడగడియారం వళ్లు విరుచుకొంటూ బద్ధకంగా గంటలు కొడుతోంది. కాంతారాణి చెంపకు చేరడేసి కళ్ళు సావిడీ మండువా అంతా కలయదిరుగుతున్నాయి. అప్పుడే లేతయెండ నిప్పుచ్చారలా మండువాగొట్టంలోంచి, తొంగిచూస్తోంది- అప్పుడే లేచిందేమో - చెదిరిన ముంగురులూ విడివడిన తలకట్టూ - చెరిగిన కోకతో నలిగిన అందంలా వుంది.

అప్పుడే రామరాజూ, రాజారావు డ్యూటీలకి వెళ్ళిపోయేరల్లే వుంది. ఇల్లంతా నిశ్శబ్దిస్తోంది.

ఎవరా వచ్చిన కొత్త ముహం?

ఏవిటా తమమధ్య చుట్టరికం?!

బాగా ప్రయాణం దెబ్బలు తిని సొట్టలు పడ్డ పెట్టె -దాంతో ఓ పాతగుడ్డలమూట- ఆ మూటలోంచి తొంగిచూస్తోన్న రాగి చెంబూ - ఆ వచ్చిన కొత్తవ్యక్తి తాత్కాలికపు టాస్తి! ఇవి కాంతారాణి లేవగానే చూచిన అపూర్వ దృశ్యం.

"అయ్యో నా బంగారు తల్లీ! నీ కోసమే నే నా రాక! కాంతానివి కావే! అలా కురచగా చిక్కిపోయా వేమే? నన్నెగాదిగా అలా చూస్తావేమే? నేనే నే! రత్తమ్మ బామ్మని! జ్ఞాపకం లేదటే? నీ పెళ్ళికి, ఆయనా నేనూ దడదడలాడుతూ వచ్చాం" అంది.

కాంతారాణి తొట్రుపాటు, తడబాటూ పడుతూ, "మీరా బామ్మగారూ లోపలికి రండి!" అంది. ఆ వచ్చినావి డెవరో ఎంత గుర్తుకు తెచ్చుకుందా మనుకున్నా, అంత దూరం పోతోంది జ్ఞాపకం! తన భర్తతరపు వాళ్ళవరేనా ఏమో? అనుకుని స్వాగతం పలికింది!

"ఇదేనటే మర్యాద? వచ్చి రాగానే, పలకరించి, కాళ్లకి నీళ్ళిచ్చి—కష్టం సుఖం అడుగుతారా? ఏవే కాంతం? మరి మీ ఆయ నేడీ? మరి దేడీ? పిల్ల లేరీ?...తోడికోడ లేదీ? ఆవిడేమన్నా సరసురాలేనా? ...ఎంత సంపాయించుకున్న వాళ్ళయితే మాత్రం, చుటం పక్కం మర్యాదా మాన్యం వుండొద్దుటే?......ఏవిటో నా సోది నాదే గాని......ఎంత ఫేశన్లయితే మాత్రం?...కాస్త నిజాయితీ అదీ ఉండదటే? అంత గర్వాలయితే...ఏమోనమ్మా...అదిగాదు గాని......మీ ఆయన కేం ఉద్యోగం?"

ఏవిటీ అసందర్భమైన తగులాట. అనుకుంది కాంతారాణి. మళ్ళీ ఏమంటే ఏం చెప్పుతుందో అని, రత్తమ్మ ధోరణి వెగటనిపించినా, తేలిగ్గా నవ్వేస్తూ...

"ఏదో కుర్రవాళ్లం తెలీదండి బామ్మగారూ! ఏదీ పెద్ద ఆసరాలేక ఇలా తెలుగు మీరిపోయి ఉన్నాం...మమ్మల్నడిగే వాళ్ళూ లేరు! అంతా మాలో మేమే గౌరవించుకున్నా, హెచ్చరించుకున్నా...ఉండండి నీళ్ళు తెస్తాను."

"ఓసి నీయిల్లు బంగారంగానూ! ఊరికే అన్నానే! ఇంతకుముందే సందుమొగదల కుళాయిదగ్గర కడుక్కున్నా లేవే! ఐతే మీ ఆయన కేం వుద్యోగం?"

"ఏదో కంపెనీలో మేనేజరుగా పని చేస్తున్నారు! ఏం పని లెండి!"

"అబ్బో మేనేజరు గిరీ చేస్తున్నాడూ? వెర్రి వెంగళాయిలా ఉండేవాడు! బామ్మా బామ్మా అంటూ మొన్న మొన్నటిదాకా నా కొంగట్టుకునే తిరిగే వాడేవ్!"

రత్తమ్మగారి ధోరణి పాము మెలికలు తిరిగిపోతోన్నట్టుతిరిగిపోతోంది గాని, ఆగిన పాపాన పోలేదు. మొదటిసారి, వాళ్లుంటోన్న ఇల్లు పొగడ్డం మొదలుపెట్టింది. ఆ పొగడ్తలు అగడ్తలుదాటుతోంటే, కాంతారాణి మధ్యలో అడ్డుతగిలి, "అద్దె యిల్లండీ!" అంది.

"అయ్యో! అయ్యో! సొంతఇల్లనుకునే ఇందాకట్నుంచీ నోరు వాగుతోందే!"

కాంతారాణి బామ్మగార్ని లోపలికి తీసుకెళ్ళి, తోడికోడలు సుబ్బలక్ష్మికి చూపుతూ, "చూశావో? మనింటికి చుట్టాలొచ్చారు! ఈమధ్య ఎవరూ రావటంలేదని ఒహటే పలవరిస్తున్నావు" అంది.

తోడికోడలు ముహం గంభీరంగాపెట్టి, "ఏవూరిబామ్మ" అంది కాస్త నిర్లక్ష్యంగా.

రత్తమ్మ మెరుపు కొట్టినట్టు నిలుచుండిపోయి—తేరుకొని, "రాజారావు పెళ్ళాం ఇదేనేమిటే కాంతం దీని పెళ్లికి నే రానేలేకపోయాను. అప్పుడాయన కెంత జబ్బో! క్షయ పీడించి, పీడించి వదిలిపెట్టింది. తీరా ఇవతలపెట్టాకా, మదనపల్లి తీసుకెళ్ళమన్నారు!...ఇంకేవుంది? ఆ ప్రాణజ్యోతి ఆరిపోయింది...ఒహటే యమయాతన పడ్డాడు మహారాజు...చచ్చిపోయేటప్పుడు కూడా, రాజారావు పెళ్ళి కెళ్ళలేదనే బెంగతో పోయాడు" -

"అయ్యయ్యో! తాతగారూ మీరూ తప్పకుండా రావాల్సింది, మీ రాజారావు మనవడిపెళ్లికి దంపతి తాంబూలాలు పోయాయి గామోలు పాపం!"

"ఆ రాజారావంటే, ఆ మహారాజు కెంతభిమానం! ఎంతభిమానం? ఇంకా కాంతం మొగుడంటేనే కాస్త ఇదిగాని, మీ ఆయనంటే పడి చచ్చిపోయేవాడు"

ఇక అక్కణ్ణుంచీ రత్తమ్మపడ్డ కష్టాలన్నీ ఏకరువు పెట్టబోయింది.

"వద్దులెండి!...ఏవే కాంతక్కా! బామ్మకిల్లంతా చూపించలేక పొయ్యావా? దొడ్లో మల్లిపందిరీ...చిక్కుడుపాదులూ...బంతి మొక్కలూ...బాదం చెట్టూ..."

రత్తమ్మ పర్యవేక్షణలో అవన్నీ పాసయ్యాయి. చిక్కుడుపాదుని తెగ మెచ్చుకొంటూ, "ఆకుకి నాలుగేసి కాయలు విరగ్గాశాయే నాతల్లీ! మాయింట్లో చెట్టంతా పురుగు నాకిపోయింది" - బాదం చెట్టు నిండా విరగబడుతోన్న పండూ, ముదర కాయల్నీ చూసి, "ఒక్క నాలుగు తింటే పుడిసెడు నీళ్లు పుచ్చుకొంటే చాలే కడుపు నిండిపోతుంది."

మల్లిపందిరిని చూచి ఆనందించే సౌభాగ్యవల్లిక తెగిపోయినందుకు విచారించి, గతాన్ని నెమరేస్తూ, "ఆరోజుల్లో గుప్పెడు పువ్వులిలా తీసుకు తురుముకోవడమే కొప్పులో - ఇప్పుడా షోకులన్నీ వెళ్ళమారాయి" -

కాంతారాణి కళ్లు తిరుగుతున్నాయి రత్తమ్మ మాటలకి. పొద్దుటే కాస్త కాఫీ అన్నా తాగనిచ్చేట్టు లేదు. ఏవన్నా తన నోట్లోంచి మాట ఊడిపడేసరికి పూర్వ

52-వ పేజీ చూడండి)

# ★ పిలవని పేరంటం ★

(11-వ పేజీ తరువాయి)

పురాణం ఎత్తుకొని సోది చెబుతుంది. పోనీ అవిడన్నా కాఫీ తాగుతుందా? ఆచారముంటుందో ఏమో...? విషకషాయముంటుందేమో?

ఇక ఉండబట్టలేక, "కాస్త కాఫీ తాగుతారా? బామ్మగారూ!" అని అడిగింది.

"ఇస్తే వద్దంటానా? నా కలాంటి వెర్రులేంలేవే తల్లీ! ఇస్తే వద్దనడం నా కీజన్మలో చాతగాదు. కాస్త పంచదార చురుగ్గా తగిలితే ఆ కాఫీ దోషం పూర్తిగా పోతుంది."

కాంతారాణి నవ్వుకొంటూ లోపలికి పారితీసింది. ఇప్పుడు మాట్లాడేందుకెవరూ లేకపోవడంతో నే నోట్లోనే గొణుక్కోవడం మొదలుపెట్టింది. ఆ మాట్లాడే దేమిటో నాలిక చివర్నుంచి, ఆ పలుకు లెలా తెగిపడి పోతున్నాయో, ఆవిడకే అర్థంగాదు.

"ఏమిటండో మామ్మగారూ! అప్పుడే గొణుగుడు మొదలుపెట్టారూ? ఏం జరిగిం దేమిటి?" - అంది సుబ్బలక్ష్మి వంటింట్లోంచి సావిట్లోకి అడుగుపెడుతూ.

"గొణుగుడు లేంగాని ... అమ్మాయీ! రాజారావు నీతో అచ్చటగా ముచ్చటగా ఉంటున్నాడా? నీతో సరసంగా మాట్లాడుతాడా? తోడికోడలు బాగా చూస్తోందా? .. ఏదో పెద్దదాన్ని అడిగానంటే, నీ మంచికోసమే, అనుకో!"

సుబ్బలక్ష్మికి మనసు పట్టలేనంత నవ్వొచ్చింది. ఈ అడగడంలో అంతరాలేమిటి? కడుపులో ఎలాంటి ఉద్దేశ్యం పెట్టుకొని అడిగినట్టు? తనేమైనాఅంటే, అది కాంతారాణి చెవుల్లో ఊదడానికా? ఏమో? రత్తమ్మ ఎలాంటి హృదయవేదనతో అందో తనకి నీడగా జాడగా కనిపిస్తోంది. ఇలాంటి మూర్ఖమ్మన్యులకి పెడసరంగానే సమాధానం చెప్పాలి.

పెద్దవాళ్లకుండే పిచ్చిలో ఇదొకటి! ఏదో 'ఔ' నూ, కాదంటే తీరిపోయె. . కాని సుబ్బలక్ష్మిమాత్రం, "ఆ అలాగుటండీ! నాకు తెలీనే తెలీదు తోడికోడలు నన్ను బాగా చూడాలని! ఇక మాఆయనన్నారూ? మీరెరగనిదేమిటి? ఒక అచ్చటా ముచ్చటా? ఒక సినిమావా? ఓ నాటకమా? రోజూ గదిలో కీచులాటే" -

"నేననుకొంటూనేవున్నాను ఈకాంతారాణి అంతకంటె ఉద్ధరిస్తుందనుకున్నానుటే చిట్టితల్లీ! ఇంకా నువ్వు చిన్నపిల్లవి. అమాయకురాల్ని చేసి ఆడిస్తోందన్నమాట!...మీ అమ్మనీ నాన్ననీ నే బాగా ఎరుగుదున్లే! అందుకే ఈ తాపత్రయం పడుతున్నానే నీకోసం! ఐతే, ఎందుకిక్కడుండటం? వేరే కాపురం పెట్టుకోపోయారూ? వేరే వుంటే ఈపీడ వదుల్తుందిగాదుటే"

"అలాగే ఆలోచిస్తున్నాం ... త్వరలో ఇక్కణ్ణుంచి దయచేస్తే నేగాని వదల్దు... నేనెంత చెప్పినా, మీ మనవడు వింటారా? మీరే ఆ కాస్త ఉపకారం చేసిపొండి"

"అక్షరాలా ఉన్నమాటన్నావే అమ్మాయీ! నా కిలాంటి విషయాల్లో చెప్పక్కర్లేదే తల్లీ! వెళ్తూ, వెళ్తూ ఆమాత్రం ఉపకారం చేయలేనూ?" అంది.

* * *

"ఐతే ఆవిడెందుకొచ్చినట్టూ? ఏంపని మీద? ఏంఅవసరం?"

రాజారావు గుక్క తిప్పుకోకుండా అన్నాడు.

"పోనీరా! ఏదో పెద్దముండ! ఓమాటు చూచిపోవడానికి వచ్చి ఉంటుంది! చిన్నప్పటి చనువుబట్టి ఏదో చుట్టం చూపుగా వచ్చింది! మరో రెండురోజులుండి వెళ్ళిపోతుంది" - అన్నాడు రామరాజు ఆమె రాకలో గొప్ప విశేషం లేదన్నట్టూ, ఏం ప్రమాదం లేదన్నట్టు.

"అలా వెళ్ళిపోతే విచిత్రం లేదు. నిక్షేపం లాంటి కొంపలో నిప్పెట్టాలని చూస్తోంది.

---

జూనియర్ డాక్టర్: కొత్తగా వచ్చిన రోగి కేసు చిత్రంగా వుందండీ! తను ఒకణ్ణి కాదు - యిద్దరంటాడు.

సీనియర్ డాక్టరు: ఏం సలహా యిచ్చారు?

జూ. డా.: ఏమీ తోచలేదండి.

సీ. డా: దాని కేముందీ; రెండోవాణ్ణి వెంటపడి తరిమెయ్యమని ఆరోగికే చెప్పండి!

---

## రచయితలకు మనవి

మాకు కథలు, గేయాలు, చిత్రాలు, ఫొటోలు పంపేవారు ఈ క్రింది అంశాలను గమనించ ప్రార్థన.

ప్రచురించని వానిని త్రిప్పిపంపగోరే వారు బుక్ పోస్టుకు అవసరమైన స్టాంపులను, రచనలూ, చిత్రాలూ, ఫొటోలతోనే చేర్చిపంపాలి

బుక్ పోస్టుకు అణా స్టాంపుకు తక్కువ కాకుండా పంపాలి.

రచనలను కాయితానికి ఒకే వైపున సిరాతో వ్రాసిపంపాలి.

ఫొటోలు కనీసం కార్డు సైజులో వుండాలి. నెగటివ్‌లు స్వీకరించబడవు.

చిత్రాలు ఇండియన్ ఇంకుతో వేసిపంపాలి రంగుల చిత్రాలు స్వీకరించబడవు.

ప్రచురణ విషయాన్ని వెంటనే తెలియచెయ్యడం కష్టం.

నిరాకరించబడిన రచనలను త్రిప్పి పంపడానికి మాకు కనీసం ఒక మాసమైనా వ్యవధి అవసరం. ఫొటోలు, చిత్రాల విషయంలో యింకా ఎక్కువ వ్యవధి కావలసివుంటుంది.

ప్రచురించే వానిని గురించి ప్రచురించే ముందు మాత్రమే తెలియపరచగలము.

మాకు పంపిన రచనలను, ఫొటోలను, చిత్రాలను గురించి మా కార్యాలయం నుంచి ఎవ్విధమైన సమాచారమూ అందనిదే, వాటి ప్రతులను యితర పత్రికలకు పంపవద్దని ప్రార్థన.

రచయితలూ, చిత్రకారులూ, సహృదయంతో సహాకరించగలరని విశ్వసిస్తున్నాము.

—సంపాదకుడు.

తెల్లవారుఝామున మూడు గంటలప్పుడు డాక్టరుగారింట్లో టెలిఫోన్ మోగింది. మంచి నిద్రలో వున్న డాక్టరుగారు మెలకువ తెచ్చుకొని లేచివచ్చి రిసీవర్ ఎత్తి చెవులో పెట్టుకొన్నాడు.

"డాక్టరుగారూ! నిద్రపట్టటం లేదండీ" అని ఒక గొంతుక ఆయన చెవుల్లో గొణిగింది.

"అల్లాగా! అయితే టెలిఫోన్ అలాగే పట్టుకునివుండండి; - జోలపాట పాడతాను!"

తంపులమారి! ఇక్కడి వక్కడా, అక్కడి విక్కడా చేరేసి ..వాళ్లకీ వీళ్లకీమధ్య రాయబారం నడిపి తగూలాడుకుంటే చూడాలని ఏడుస్తోంది "ఇంగాంటి వాళ్లని మెడబట్టుకు గెంటెయ్యాలి" - సుబ్బలక్ష్మి రాజారావు మాటల్ని అంగుకొంటూ, "వచ్చిన మొదట్లోనే మమ్మల్ని విడిపొమ్మని సలహా యిచ్చింది. ఈ రెండుమూడు రోజుల్లోనే ఎంత నిప్పు రాజబెట్టిందనుకొంటున్నారు? కొంతక్కయ్యతో, తియ్యగా మాట్లాడుతూ, మీఆయ నెప్పుడూ ఆ సుబ్బలక్ష్మి మీదే కళ్ళుపారేసి చూస్తాడేవే అందిట!"

ఈమాటలకి కాంతారాణి, రామరాజు గట్టిగబడి నవ్వుకున్నారు

"ఈవిడతో హాస్య కాలక్షేపం బాగానే వుందే! ఇదివరలో ఇంత సందడీ వడీ లేదు. ఎప్పుడూ మందకొడిగా ఉండేది! రత్తమ్మగారొచ్చి మనలో చైతన్యాన్ని మేల్కొల్పారు"

ఈ నవ్వులకీ, మాటలకీ రాజారావు వళ్లు మండుతోంది

"ఇంకా నయం! ఈవిడ మాటలు వింటే కొంపలు గుండమౌతాయి. నిన్న రాత్రి చాటుగా పిలిచి, సుబ్బలక్ష్మికి ఈయింట్లో ఉండడం ఇష్టం లేదుట! వేరే ఉండాలని ఉందిట! అందుకని ఈవిడ రాయబారం నడుపుతోందిట!. ఆమయిన్ని నాలుగు చీవాట్లు వేద్దామనుకొన్నా" -

"అంతదాకా వచ్చిందా ఈవిడతతంగం?"

"ఇదేనేమిటి! ఇలాంటివి లక్షలు! ... ఎందుకూ? ఎవళ్లదగ్గర వాళ్ల మాటలాడి తగ్గదామని చూస్తోందండీ"

సుబ్బలక్ష్మి మాటలకి కొరకొరలాడుతూ, "ఏదీ ఎక్కడుంది? పిలువూ" అన్నాడు రాజారావు

"ఏరోయ్ రాజూ! అనవసరంగా ఆవిడ మీద చెయ్యి చేసుకోకు ... ఎందుకొచ్చిన అప్రతిష్ఠ" -

"లోపల గుర్రుపెట్టి నిద్ర పోతోంది" -

"బాగా మదించిలిసీ .." రాజారావు లోపలికి వెళ్ళాడు

ఇవతల రామరాజూ, కాంతారాణీ, సుబ్బలక్ష్మి ఊపిరి బిగబట్టుకూర్చున్నారు. కాబోయే సంఘటన ఊహించుకొంటూ, వచ్చేనవ్వు నాపుకొంటూ.

రాజారావు అన్నంతపనీ చేశాడు.

ఇవతలికి తీసుకొచ్చి, "ఏం రత్తమ్మగారూ! కడుపునిండా తిని కళ్ళనిండా నిద్రపోయారా?. ఐతే, ఇక్కడికి మీరేం పనిమీద వచ్చినట్టు?"

రత్తమ్మగారు ఆవలిస్తూనే, సగం కునికిపాట్లు పడుతూ జోగుతూ,

"ఉండరారాజూ! శుభ్రమైన నిద్ర చెడగొట్టేశావు. అయ్యో! రామ! పెద్దముండనిలా కష్టపెడితే ఎట్లారా! రేపు నీకొడుకు నెత్తుకొని, ఆడించాలా? ఎందుకొచ్చావంటావా? మిమ్మల్ని చూసి పోవడానికి! అయ్యోరాత! లేకపోతే నేనెందుకురా ఇక్కడికి రావడం?" -

రత్తమ్మ కిప్పటికి, రాజారావు కళ్ళలోంచి చూస్తే వేడియూపులికి నెమ్మదిగా నిద్ర తెల్లవారింది

"ఐతే నువ్వొచ్చి ఉద్ధరించేదేమిటిక్కడ? వాళ్ళకీ వీళ్ళకీ తంపులు పెట్టడానికా? చిన్నప్పట్నుంచీ నీ పాడుబుద్ధి పోనిచ్చుకున్నావా! వచ్చి, రెండుమూడురోజులైందో లేదో అప్పుడే నిక్షేపంలాంటి సంసారంలో నిప్పులు పొయ్యడానికి చూస్తున్నావా?"

"అయ్యొకర్మ!. చూశారా! చూశారా? న్యాయంలేదూ? దేవుడులేడూ? వీడి పొగరు పొగబెట్ట! ముప్పయ్యేళ్లు అగ్నిహోత్రంలో బతికినదాన్ని. నన్నేలాంటి మాటలంటున్నాడో! పురుగులుబట్టి చస్తారు! మీ సంసారాలకి నేనేం పీడనయ్యన్రా!"

"నువ్వుచేసిందేమిటి? నిన్న రాత్రి పిలిచి విడిపొండని చెపుతావా?"

"అందులో తప్పేవుంది? ఇంతకంటే మహాకబుర్లు చెప్పినవాళ్లే విడిపోయ్యారు! అన్నదమ్ములైనందుకు విడిపోవాల్సిందేరా! పొత్తు కుదరకపోతే, ఏంచేస్తారు?...చిన్నప్పట్నుంచీ ఎంత గౌరవంగా బతికాను! ఆయనున్నంతకాలం పల్లెత్తుమాటనిపించుకున్నానా? . నాకేం భయమా? ఎదుటగుండానే అంటాను! నీపెళ్లాం ఓసబ్బ. దేవతలికి పంచాంగం చెబుతుంది... పెళ్ళాం మాట వినేవాడెకి, అమృతమైనా చేదేనట" -

"ఇక్కడ మీరొక్షణం ఉండడానికి వీల్లేదు. తక్షణం వెళ్ళిపోవాల్సిందే"

"వెళ్లక ఇక్కడ కాపురం చేస్తాననుకున్నావురా?" -

రామరాజు పర్సుతీసి, "ఇదిగోండి! బామ్మగారూ! రైలు ఖర్చులి కుంచండి" అని ఎదురూపాయలనోటు అందించాడు

"నెయ్యేళ్లు వర్ధిల్లురా తండ్రి వర్ధిల్లు! ఈ వెర్రి రత్తమ్మని మర్చిపోకు" -

"రత్తమ్మ మూటా, పాత ట్రంకూ పట్టుకుని గుమ్మం దిగింది.

రాజారావుకళ్ళల్లో నిప్పులు చెరుగుతూ, "ఐదురూపాయ లెందుకురా దానికివ్వడం? మతిలేకపోతేగాని! ఇలాంటి చీడపురుగుల్ని నలిపి పారెయ్యాలి" -

సుబ్బలక్ష్మి కాంతారాణీ బరువుగా ఓ నిట్టూర్పు విడిచారు.

★

## ★ కుర్చీలో కూనిరాగం ★

(4-వ పేజీ తరువాయి)

కనుమలు అంతా పోగాకు తోటలుగా చేయడం, రెండు విశాఖపట్టానికి మంచి నీళ్ళ సముద్రం భీమునిపట్నానికి పాల సముద్రం తీసుకురావడం ఎవరూ ప్రణాళికలు వెయ్యకుండానే పొగాకు కంపెనీల ధర్మమా అని ఆంధ్రదేశంలో పొగాకు షంటే భారీ పంట అయి కూర్చొంది ఆమధ్య ఎప్పుడో భీమునిపట్నానికి ప్రభుత్వం ఆఫీసులు తెస్తామని విశ్వనాథంగారు జనాంతికంగా గొణిగేరు విశాఖపట్నానికి వేసవి రాజధాని తెచ్చారు బాగానే ఉంది. వేసవి రాజధానికన్నా ముఖ్యంగా విశాఖపట్నానికి కావలసినది మంచినీళు చెన్నపట్నంలో పదవులలో లేనప్పుడు మరే రాజకీయ వ్యవహారాలలో బిజీగా ఉండనప్పుడు విశాఖపట్నం చైర్‌మన్‌గా విశ్వనాథంగారు చాలాకాలం ఉన్నారు కనుక ఆఊరికి నీరు ఎంతముఖ్యంగా అవసరమో చెప్పక్కర్లేదు గిరీశంగారు చెప్పినట్టు మంచినీళ్ళ సముద్రం తెచ్చినా తేకపోయినా "ఎప్పుడు నెడతెగక పారు" వాటర్ సప్లయి ఏర్పాటు చేస్తే అదే పది